# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# సంగ్రహం

73వ రాజ్యాంగ సవరణ చట్టము పశుసంవర్ధక శాఖకు సంబంధించిన అధికారాలు, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయింపు – ఉత్తర్వులు జారీ

---

**పశుసంవర్ధక శాఖ, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ (ఎహెచ్.1)**

**జి.ఓ.ఎమ్.ఎస్ నెం.106** **తేది: 31.12.07**.

1.జి.ఓ.ఎమ్.ఎస్.నెం.25, పశుసంవర్ధక శాఖ, పాల ఉత్పత్తి & మత్స్యశాఖ(ఎహెచ్.1), తేది:27.3.2003

2.డి.ఓ. లేఖ నెం. 7975/ ఎమ్‌డిఎల్ 1/ 1998, తేది:05.11.2003, ప్రభుత్వ ఉపకార్యదర్శి పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధిశాఖ నుండి

3. డి.ఓ. లేఖ నెం. 7975/ ఎమ్‌డిఎల్ 1/ఎ2/ 98, తేది:07.11.2003, ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధిశాఖ నుండి

**ఉత్తర్వు:**

గ్రామీణ ప్రాంతాలలో వుండే లక్షలాది ప్రజల అవసరాలను తీర్చడానికి దోహదం చేసే విధంగా పంచాయితీరాజ్ సంస్థలను పునరుజ్జీవనం, బలోపేతం చేయుటకు 73వ రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తుంది. ఈ లక్ష్యసిద్ధికై 73వ రాజ్యాంగ సవరణ చట్టం అధికారాలను, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించే వీలు కల్గిస్తుంది. దీని ద్వారా ఇవి స్వయం పరిపాలక స్థానిక సంస్థలుగా ఈ క్రింది విషయాలలో పని చేయగలుగుతాయి.

ఎ) సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధిల కొరకు ప్రణాళికల రచన

బి) 11వ షెడ్యూలులో పొందు పరచిన అంశాలకు సంబంధించిన ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కొరకు ఉద్దేశించిన పథకాల అమలు

2) రాజ్యాంగంలోని స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ 1994 చట్టం చేయబడింది (1994 సం॥లోని 13వ చట్టం). పంచాయితీరాజ్ సంస్థలకు అధికారులను బదిలీ చేసే బ్లూ ప్రింట్ ప్రణాళిక చేయుటకై భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ 7 రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్‌సిడియారిటి సూత్రం క్రింద పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించవలసిన 10 ప్రధాన శాఖలకు సంబంధించిన అంశాలను ఆయా సంస్థలు నిర్వహించు విధుల ఆధారంగా గుర్తించింది.

3) సంబంధితశాఖల ప్రస్తుత వ్యవస్థ పని తీరును సమీక్షించుటకు మరియు యాక్టివిటిమ్యాపింగ్ ఆధారంగా పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయవలసిన అధికారాలు, విధులు,బాధ్యతలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయుటకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీవారి సిఫార్సులను పరిశీలించుటకై మంత్రులతో కూడిన ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటుచేసింది. ఈ మంత్రివర్గ ఉపసంఘం టాస్క్‌ఫోర్సు కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించినది.

**<u>బదిలీచేయవలసిన అంశాలు:</u>**

4) టాస్క్‌ఫోర్స్ సిఫార్సులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పశుసంవర్ధకశాఖకు సంబంధించి క్రింద తెలిపిన అంశాలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించడమైనది.

1. పశువైద్య సంబంధిత సేవల ఏర్పాటు
2. పశుగ్రాస అభివృద్ధి
3. పశుగణ భీమా
4. ప్రకృతి వైపరీత్యాలలో పునరావాసచర్యలు
5. భవనాల నిర్మాణం, నిర్వహణ
6. ప్రభుత్వేతర పశుగణ క్షేత్రాలను నియంత్రించడం
7. జంతువధశాలలు
8. ఋణ సౌకర్యం
9. రైతులకు సామర్థ్య పెంపుదల

5) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీచేయబడిన పై అన్ని కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన వార్షిక ప్రణాళిక తయారు బాధ్యతను ఆయా స్థాయిలలో గల పంచాయితీ రాజ్ సంస్థలు చేపట్టవలయును. విభిన్న పంచాయితీరాజ్ సంస్థల మధ్య వీటి పంపిణీ అనుబంధంలో చూపబడింది.(నిధులతో సహా)

6) స్టాటుటరీ, రెగ్యులేటరీ మరియు శాస్త్రీయ అంశాలైన నివారిణ మరియు బాగుచేసే ఆరోగ్య సంరక్షణ మరియు ఉత్పాదన పెంపుదల అంశాలు మాత్రము పశుసంవర్ధకశాఖ పరిధిలో వుంటాయి.

**<u>నిధుల విడుదల:</u>**

7) ఆర్థికశాఖ వారు సంబంధిత శాఖాధిపతుల పేరుతో బడ్జెట్ జారీచేయు ఉత్తర్వులను పంపుతారు. పంచాయితీరాజ్ సంస్థల కార్యకలాపాలకు అవసరమైన నిధులలో రాష్ట్ర ప్రభుత్వ వాటాను సంబంధిత పంచాయితీరాజ్ సంస్థల పి.డి అకౌంట్స్‌కు సర్దుబాటు చేస్తారు. ఈ శాఖకు సంబంధించిన నిధులను జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీలకు బదలాయిస్తారు. ఈ నిధులకు సంబంధించిన పర్యవేక్షణ ఆయా శాఖల శాఖాధిపతులు చూస్తారు.

**<u>అకౌంటింగ్ మరియు ఆడిటింగ్:</u>**

8) బదిలీ చేయబడిన నిధుల వినియోగం,జవాబుదారీతనం, ఆడిటింగ్, రికన్సిలియేషన్‌ను చేయించుట పంచాయితీరాజ్ సంస్థల బాధ్యత.

నిధుల వినియోగానికి సంబంధించిన వినియోగపత్రమును పంచాయితీరాజ్ సంస్థలు ఈ శాఖకు సమర్పించాలి. బదిలీ చేయబడిన అంశాలకు సంబంధించిన నిధుల అకౌంట్‌ల నిర్వహణ, వగైరా అన్నీ కూడా ఈ క్రింద తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం తయారుచేసుకోవాలి. ( G.O.Ms.No172 PR&RD (Accounts.1) Dept, dt: 16.05.05 A.P Academy of Rural Development)

**<u>సామర్థ్యం పెంపుదల:</u>**

9) పంచాయితీరాజ్ సంస్థలు నిర్వహించవలసిన ఈ రకమైన అకౌంట్‌ల నిర్వహణ & ఆడిటింగ్ రీకన్సీలియేషన్ మొదలైన అన్ని అంశాలకు సంబంధించిన సామర్థ్య పెంపుదల బాధ్యతను ఎపి.అకాడమి ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (అపార్డు) చేపడుతుంది.

10) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయబడిన కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన శిక్షణ సామాగ్రి తయారు చేయుటను సంబంధిత శాఖాధిపతి (ఏర్పాటు చేసి) అపార్డ్ కమీషనర్ వారి సమన్వయంతో పంచాయితీరాజ్ సంస్థలను ఆయా రంగాలలో బలోపేతము చేయుటకు చర్యలు చేపడతారు.

**<u>సాధారణ సూచనలు:</u>**

11) బదిలీ అయిన అన్నీ అంశాలకు సంబంధించిన వివరాలను వాటిని అమలుచేసే సంస్థలు

సంబంధింత పంచాయితీరాజ్ సంస్థలకు నివేదికలు పంపించవలెను. బదలాయించిన అంశాలకు సంబంధించిన ఉద్యోగులు ఆయా పంచాయితీరాజ్ సంస్థలకు రిపోర్ట్ చేయవలెను.

12) పేరా '4'లో సూచించిన పశుసంవర్ధకశాఖకు సంబంధించి బదలాయించిన అంశాలను సమీక్షించుటకు, పర్యవేక్షించుటకు మరియు తనిఖీ చేయుటకు పంచాయితీరాజ్ సంస్థలకు వారి వారి స్థాయిలో అధికారం కలదు. పంచాయితీరాజ్ సంస్థలు తనిఖీ చేసి వాటి మెరుగుదలకు సూచించిన అంశాలపై వారు తీసుకున్న చర్య నివేదికలను పంపవలసిన బాధ్యత ఆయా శాఖాధిపతులకు ఉంది. అయినప్పటికి నియామక మరియు క్రమశిక్షణ చర్య అధికారం మాత్రం పశుసంవర్ధకశాఖకు ఉంటుంది. జీతాలు, బట్వాడా తదితర అంశాలు పశుసంవర్ధశాఖతోనే కొనసాగుతుంది.

13) లబ్దిదారులకు, సర్వీస్ శాఖలకు మధ్య మెరుగైన సమన్వయం సంబంధాలను పెంపొందించుటకు సేవల సమర్ధంగా అందుబాటులో ఉంచుటకు కీలకమైన లోటుపాట్లను భర్తీ చేయుటకు పంచాయితీరాజ్ సంస్థలు కృషి చేయాలి.

14) అమలులో ఉన్న అన్ని సూచనలను, ఉత్తర్వులను తెలుగులో తర్జుమా చేసి ఎన్నికైన ప్రతినిధులకు పంపిణీ చేయాలి.

15) ఈ శాఖకు సంబంధించిన సాంకేతిక విషయాలు శాఖాపరమైన విషయాలలో శాఖాధిపతులు చర్యలు తీసుకుంటారు. పశుసంవర్ధకశాఖ సంచాలకులు శాఖాధిపతులకు తగు సూచనలు సలహాలు ఇస్తారు.

16) పశుసంవర్ధకశాఖ సంచాలకులు తగు చర్యలు తీసుకొనవలెను.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వారి ఉత్తర్వు ప్రకారం)

డా. ప్రియదర్శి దాస్, ఐ.ఎ.యస్
(ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి)

- పశుసంవర్ధక శాఖ, పాల ఉత్పత్తి & మత్స్యశాఖ, ఎహెచ్ ॥, ఎఫ్ ॥
- పశుసంవర్ధక శాఖ డైరెక్టర్, ఆ.ప్ర, హైదరాబాద్
- పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ (యమ్.డి.ఎల్1)
- సాధారణ పరిపాలన శాఖ (మంత్రిమండలి), హైదరాబాద్